తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
10 మే 2025
పేజీలు : 08



# కానిస్టేబుళ్ల రక్తదానం



### అభినందించిన సీపీ

**వరంగల్ ప్రతినిధి, మే 9(జనం సాక్షి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్మార్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కన్నె రాజు అలియాస్ స్విమ్మర్ రాజు, కెయుసి కానిస్టేబుల్ రవీందర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం అభినందించారు. వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవం పురస్కరించుకొని సుబేదారిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమంలో కానిస్టేబుల్ కన్నేరాజు 37వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, కానిస్టేబుల్ రవీందర్ 18 సార్లు రక్త దానం చేసినట్లుగా రెడ్ క్రాస్ సంస్థ కార్యవర్గ ప్రతినిధులు ముఖ్య అతిథి వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకరావడంతో కన్నె రాజు, రవీందర్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇరువురు కానిస్టేబుళ్లకు సర్టిఫికెట్లను అందజేశారు. రాజు, రవీందర్ లను స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని. ముఖ్యంగా ఏప్రిల్, మే మాసల్లో రక్త నిధుల్లో రక్తం కొరత ఏర్పడుతుందని. కావున కొరతను ఆదిగమించేందుకు యువత రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని సీపీ సూచించారు.

# జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- ఎమ్మెల్యే కు వినతిపత్రం సమర్పించిన గూడూరు జర్నలిస్టులు
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



**మహబూబాబాద్ ప్రతినిధి, మే 9 (జనం సాక్షి) :** ఏజెన్సీ మండలంగా ఉన్న గూడూరులో జర్నలిస్ట్ లందరికీ ఒకేచోట ఇంటిస్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం కొంత కష్టమని చెబుతున్న నేపథ్యంలో మండలంలోని వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ వారి వారి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి న్యాయం చేయాలని కోరుతూ టియుడబ్ల్యూజే(ఐజేయు) గూడూరు మండలశాఖ అద్యక్షులు యాకాంబ్రం ఆద్వర్యంలో శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి తోపాటు గూడూరు మండలానికి చెందిన యూనియన్ బాధ్యులు పాపయ్య, కరుణాకర్ రెడ్డి, యాకూబ్ అలీ, యాదగిరి, నవనీత్, నర్సింహా తదితరులు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గూడూరు మండలంలోని వర్కింగ్ జర్నలిస్ట్ లు ఇంటిస్థలాల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారని, తమ కోరిక నెరవేరుతుందని ప్రస్తుత ప్రభుత్వంపై, ఎమ్మెల్యే మురళీనాయక్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. అందుకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం వారి వారి గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లను మిగతా 2లో..

# భారత సైన్యానికి మద్దతుగా ఆలయంలో పూజలు

**కాళేశ్వరం, మే 09,( జనం సాక్షి) :** ఆపరేషన్ సింధూర్ లో ధైర్యముగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కమీషనర్ ఆదేశముల ప్రకారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో శుక్రవారం ఉదయం ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి మహేష్, స్థపతి వల్లినాయగం, ఎస్ ఈ దుర్గాప్రసాద్, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, సిబ్బంది మరియు కాళేశ్వరం గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.





## లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

3

# ఉపాధి పనుల్లో మహిళకు గాయాలు

**దస్తురాబాద్ - మే 09 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మున్యాల తండా గ్రామ సమీపంలో ఉపాధిహామీ పనికి వెళ్లిన మహిళ భూక్యా లావణ్య కు శుక్రవారం గడ్డ పారా తగిలి కాలికి గాయం అయ్యింది. విషయం తెలుసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్ వెంటనే స్పందించి వైద్యం నిమిత్తం దగ్గరలో ఉన్న ప్రతమ చికిత్స కేంద్రానికి తీసుకుని వెళ్లి స్వంత ఖర్చులతో వైద్యం చేపించారు. ఈ విషయాన్ని తెలుకున్న పలువురు ఉపాధిహామీ కూలీలు శేఖర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయండి

- ఇంజనీరింగ్ అధికారుల తో సమావేశం....
- ప్రాజెక్ట్ లో వివిధ కేటగిరిల ఏర్పాటు కు అంచనాలు రూపొందించండి...

**వరంగల్ ఎంజీఎం, మే9(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 లో భాగంగా చేపడుతున్న జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.కేంద్ర గృహ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆస్కి తో కలిసి నగరంలో చేపట్టనున్న అంశాల పై బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో స్మార్ట్ సిటీ, ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే గురువారం హైదరాబాద్ లో సమావేశంలో హాజరైన తదుపరి చేసిన సూచనల మేరకు



జల్ హీ అమృత్ కార్యక్రమం లో భాగం గా స్టార్ రేటింగ్ ర్యాంకింగ్ ప్రకారం అమృత్ నగరాలకు కేటాయించిన ర్యాంకింగ్ లో భాగం గా జిడబ్ల్యూ ఎంసీ కు ప్రభుత్వం రూ. 3 కోట్ల కేటాయించి, అందులో రూ.2.10 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో నగరంలోని 5 ,15 ఏం ఎల్ డి ఎస్టిపి లలో ఆన్లైన్ కంటినీయస్ మానిటరింగ్ సిస్టమ్ (ఓ సి ఈ ఏం ఎస్) ఏర్పాటు కు,ఎస్ టి పి భవనాల మిగతా 2లో..



## అంతర్రాష్ట్ర వంతెన వద్ద తనిఖీలు

**కాళేశ్వరం, మే09 (జనం సాక్షి) :** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని అంతర్ రాష్ట్ర వంతెన తనిఖీ కేంద్రం వద్ద కాళేశ్వరం ఎస్సై జి తమాషా రెడ్డి, అదనపు ఎస్ఐ భగవత్ మరియు వారి సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. రాబోయే సరస్వతి పుష్కరాలను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని వచ్చి పోయే వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తూ వాహన పత్రాలను మరియు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేయడం జరిగింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

- **ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**

**బెల్లంపల్లి, మే 9, (జనంసాక్షి) :** ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26లో డిగ్రీలో చేరేందుకు గాను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. అధునాతన సౌకర్యాలు మరియు ఎన్నో పేరు ప్రఖ్యాతులు గల ఈ కళాశాలలో చేరడం ద్వారా విద్యార్థులు మంచి భవిష్యత్తును ఎంచుకున్నట్లు అవుతుందని తెలిపారు. ఈ సంవత్సరం కొత్త కోర్సులు అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 38 సంవత్సరాల కళాశాల చరిత్రలో మొట్టమొదటిసారి బీకాం విభాగంలో బిఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) కోర్సును ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఈ కోర్స్ ద్వారా డిగ్రీ పూర్తి కాగానే విద్యార్థులకు వెంటనే స్వయం ఉపాధి అవకాశాలు మెరుగ్గా లభిస్తాయని వివరించారు.

**- వినూత్న కోర్సులు - విభిన్న సబ్జెక్టులు.**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ లో- హిస్టరీ, ఎకనమిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, కంప్యూటర్, బీకామ్ లో బీఎఫ్ఎస్ఐ బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్, బీ కామ్ టాక్సేషన్, బీకామ్ కంప్యూటర్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్, బాటని, జువాలజీ, కెమిస్ట్రీ, కంప్యూటర్, బీఎస్సీ ఫిజికల్, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్దేశించుకుని తగిన కోర్సులు, సబ్జెక్టులు ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు.



అంతేకాకుండా పీజీ కోర్సులు ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంకామ్ అందుబాటులో ఉన్నాయని వివరించారు. డిగ్రీ తర్వాత పీజీ కూడా ఇక్కడే చేసే అవకాశం ఉంటుందని అన్నారు.

**విద్యార్థుల సహాయార్థం ఉచిత సేవలు.**

ప్రస్తుత విద్యా సంవత్సరంలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలనుకునే విద్యార్థుల కోసం కళాశాలలో స్వచ్ఛంద సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఆయా కోర్సులు, సబ్జెక్టుల ఎంపిక, దరఖాస్తు విధానం తదితర సందేహాల నివృత్తి కోసం విద్యార్థులు కళాశాలలో సంప్రదించవచ్చని సూచించారు. జాతీయ స్థాయి న్యాక్ బి గ్రేడు కలిగిన ఈ కళాశాలలో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపాలని, ఈ దిశగా తల్లిదండ్రులు కూడా ఆలోచించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9959269975లో కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

## జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

ప్రత్యేకంగా గుర్తించి మొదటివిడతలోనే ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్ట్ లు అనేక మంది పేద, మధ్యతరగతి వర్గాల నుండి వచ్చిన వారే అధికంగా ఉన్నారని, మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ రాజీవ్ యువవికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లకు ఆ పథకాన్ని మంజూరు చేసి ఉపాధి అవకాశాలను కల్పించాలని సిహెచ్ శ్రీనివాస్ అభ్యర్థించారు. జర్నలిస్ట్ ల వినతి పై ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అత్యంతసానుకూలంగా స్పందించారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇండ్లు ఇవ్వడం ద్వారా వారికి శాశ్వత ప్రయోజనాన్ని చేకూర్చాలని తాను బలంగా భావిస్తున్నానని అన్నారు. రాజీవ్ యువవికాసం పథకంలోనూ జర్నలిస్ట్ లకు అవకాశం కల్పించే అంశాన్ని ఖచ్చితంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. తన విజయంలో అనేక మంది జర్నలిస్టుల బాగస్వామ్యం కూడా ఉందని, జర్నలిస్ట్ కుటుంబాలు గుర్తుంచుకునేలా సహకరిస్తానని తెలిపారు. గూడూరు మండలకేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం అంశాన్ని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ దృష్టికితేగా ఇది కూడా సమంజసమైన డిమాండ్ గానే తాను భావిస్తున్నానని మండల పర్యటనకు వచ్చినప్పుడు జర్నలిస్ట్ లతో కలిసి పరిశీలన చేస్తానని మాట ఇచ్చారు. జర్నలిస్ట్ ల సమస్యలపై అత్యంత సానుకూలంగా స్పందించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

## జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయండి

మీద సోలార్ ఎనర్జీని తయారు చేయడం కోసం ప్యానెల్స్ ను ఏర్పాటు చేసి ప్రతి రోజు 70 కిలో వాట్స్ ఉత్పతి చేసే యూనిట్ కు, 15 ఏం ఎల్ డి ప్లాంటు యందు మురికి నీటిని శుద్ధీకరించి పరిశ్రమలకు పంపడానికి వీలుగా (రీ యూజ్) ఏర్పాటు చేయుటకు మొత్తం గా రూ. 3 కోట్లకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్, స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**రామకృష్ణాపూర్, మే 09 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 20వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి నాయకులు పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సిహెచ్పి ఆవరణలో ఫిట్ సెక్రటరీ హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడారు. నలభై నాలుగు గా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్న కేంద్రప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలన్నారు. సింగరేణి యూనియన్ ఎనికల్లో గుర్తింపు సంఘంగా గెలిచిన వెంటనే ఇచ్చిన హామీల్లో ప్రతి హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే యూనియన్ ఏఐటియుసి మాత్రమే అని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా తలపెట్టిన సమ్మెలో కార్మిక లోకం ఏకమై విజయవంతం చేయాలని కోరారు. ఈ



సమావేశంలో మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏరియా వైస్ ప్రెసిడెంట్స్ ఇప్పకాయల లింగయ్య, సుదర్శన్, ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ నాగేంద్ర బట్టు, దినేష్, సిహెచ్పి ఫిట్ కమిటీ మెంబర్స్ మాదాసి వేణుగోపాల్, సిరాజ్, నరేంద్ర, రాజమౌళి, కృష్ణ స్వామి, శ్రీధర్ రావు, నాగరాజు, శ్రీనివాస్, కోటేష్, ప్రవీణ్ కుమార్, భాస్కర్, చంద్రు, మహిళా కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిరికొండ

**టేకుమట్ల మే 09 (జనంసాక్షి) :** టేకుమట్ల మండలం లోని దుబ్యాల గ్రామంలో తెలంగాణ తొలి శాసన సభాపతి, ప్రస్తుత. శాసన మండలిలో ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి దుబ్యాల గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు గట్టు రవీందర్ రమాదేవి కనిష్ట కుమార్తె. లేఖన. లక్ష్మీనారాయణ గౌడ్. వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ మాజీ సర్పంచులు బిల్లా కంటి ఉమేందర్రావు కొలిపాక రాజయ్య మాజీ వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య యువజన నాయకులు జక్కుల కిరణ్ పాలశంకర్ రుద్రవేన కుమార్ నేరెళ్ల సునీల్ శంకర్ చిట్యాల సారయ్య లక్ష్మణ్ సింగిలి నారాయణరెడ్డి రేణిగుంట్ల రాజ్ కుమార్ సముద్రల మొండయ్య చరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఐటి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్పర్సన్గా పద్మశ్రీ డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి

**వరంగల్ ఎంజీఎం, మే 9(జనంసాక్షి):** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ (ఎన్ ఐ టి డబ్ల్యు) బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ (బి ఓ జీ) చైర్పర్సన్గా పద్మశ్రీ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం, డా. మోహన్ రెడ్డిని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్పర్సన్గా నియమించింది. ఆరు నెలల కాలానికి లేదా కొత్త చైర్పర్సన్ నియామకం వరకు లేదా తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ఈ పదవిలో కొనసాగుతారు. సయెంట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు మరియు ప్రముఖ పరిశ్రమదారు అయిన డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి, అనేక దశాబ్దాల నాయకత్వ అనుభవం, లోతైన పరిశ్రమ జ్ఞానం మరియు భారతదేశంలో సాంకేతిక విద్యా పురోగతికి బలమైన కట్టుబాటుతో ఈ బాధ్యతను స్వీకరించారు. ప్రస్తుతం ఆయన ఐఐటీ హైదరాబాద్ మరియు ఐఐటీ రూర్కీ బోర్డ్లకు కూడా చైర్పర్సన్గా సేవలందిస్తున్నారు.



భారత ఇంజనీరింగ్ మరియు ఐటీ సేవల రంగంలో ప్రముఖంగా నిలిచిన డా. రెడ్డి, గతంలో నాస్కామ్ ఛైర్మన్గా పని చేసి, భారత టెక్నాలజీ మరియు సేవా రంగాలను ప్రపంచ వేదికపై ముందుకు తీసుకెళ్లే విధానాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు. దేశానికి వ్యాపారం మరియు పరిశ్రమలలో చేసిన అత్యుత్తమ సేవలకు గాను ఆయనకు భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా నిట్ వరంగల్ డైరెక్టర్ మరియు సంస్థలో చైర్పర్సన్ ఇన్చార్జ్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ఆనందం వ్యక్తం చేస్తూ: ఇలాంటి సమయంలో డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి నిట్ వరంగల్ కు మార్గనిర్దేశం చేయడం మాకు గొప్ప గౌరవం. ఆయన నాయకత్వం సంస్థ యొక్క విద్యా లోతును, పరిశోధనా సామర్థ్యాన్ని మరియు పరిశ్రమ సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని నమ్ముతున్నాము మరియు ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యా మరియు పరిశోధనలో కేంద్రంగా మారే దిశగా ఆయన మార్గదర్శనం అమూల్యంగా ఉంటుంది

## కాటారంలో జరగని ఉపాధి పనులు..!

- **గ్రామపంచాయతీలో అధికారుల వింత పోకడ?**



**కాటారం మే 9( జనం సాక్షి) :** కాటారం గ్రామ వంచాయతీలో ఉపాధి పనులకు బ్రేక్ పడింది. అధికారుల వింత పొకడతో ఉపాధి కూలీలకు గత నాలుగు రోజుల నుండి పని కల్పించడం లేదని బిఆర్ఎస్ నాయకుడు జక్కు శ్రావణ్ ఆరోపించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పెన్డౌన్లో ఉన్నారని చెప్పు తూ ఉపాధి కూలీల ఉపాధికి ఎగనామం పెట్టారని పేర్కొన్నారు. పై అధికారులను వివరాలు అడుగుతే పొంతన లేని సమాధానం ఇస్తున్నారని తెలిపారు. జూన్ లో వర్షాలు పడితే కూలీలు యధావిధిగా వ్యవసాయ పనులలో నిమగ్నమై వ్యవసాయ పనులకు వెళ్తారని, ఉపాధి హామీ పనులు ఏప్రిల్, మే నెలలో మాత్రమే చేస్తారని గత సోమవారం నుండి ప్రజలకు కూలి పనులు కల్పించలేకపోయిన మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు. కాటారం గ్రామపంచాయతీలో ని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎందుకు కల్పించలేక పోయారో జిల్లా కలెక్టర్ విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాటారం గ్రామపంచాయతీలోని ఉపాధి హామీ కూలీలు అందరికీ వెంటనే పనులు కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని బిఆర్ఎస్ నాయకుడు జక్కు.శ్రావణ్ డిమాండ్ చేశారు.

## కోట గుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



**గణపురం, మే 09 (జనంసాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు గోశాల గోమాతలకు రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన మాడుగుల భాగ్యలక్ష్మి తిరుపతి రెడ్డి దంపతులు శుక్రవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి తిరుపతి రెడ్డి దంపతులు స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## చాకలి ఎస్సీ సాధన సమితి మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**పాలకుర్తి, మే 09(జనంసాక్షి):** ఈ నెల 28న హైదరాబాద్‌లోని సందరయ్య విజ్ఞాన కేంద్రంలో చాకలి ఎస్సీ సాధన సమితి 8వ వార్షికోత్సవం మహాసభ వాల్పోస్టర్ను శుక్రవారం చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు చాకలి శ్రీలక్ష్మీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాకలి కులంను బీసీ జాబితా నుంచి ఎస్సీ జాబితాలోకి మార్చేందుకు పోరాడుదామన్నారు. దేశంలో 18 రాష్ట్రాల్లో మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో బట్టలు ఉతికే కులం ఎస్సీల్లో ఉన్నారని గుర్తు చేశారు. ఆయా రాష్ట్రాల్లోని చాకలి వృత్తిపై ఆధారపడి జీవించే వారందరు ప్రభుత్వ పథకాలను అనుభవిస్తున్నారని అన్నారు. దేశంలోని వేర్వేరు రాష్ట్రాల్లో కులవృత్తిపై జీవించే వారు ఒకే కులంలో ఉండాలి తప్ప రాష్ట్రానికి ఒక కులం పేరుతో చీల్చడంతో ఆర్థికంగా వెనుకబడిపోతున్నారని అన్నారు. హైదరాబాద్లో జరిగే మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ లక్కినపల్లి పున్నయ్య. కంచ ఐలయ్య హాజరవుతున్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి, మే 9(జనంసాక్షి):** తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద  ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు..తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని,ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.అభ్యర్థుల అర్హతలు ఈ క్రింది విధంగా ఉండాలని వివరించారు.ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఉండాలి.ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్) డిప్లొమా (సివిల్),బి.టెక్ (సివిల్)లేదా ఇతర సమానమైన అర్హత కలిగి ఉండాలన్నారు. ఈ సర్వే శిక్షణకు దరఖాస్తు విధానం, దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100రూ చెల్లించి పొందవచ్చు. అని తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ17 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే) వరకు చెల్లించాలని కోరారు. ఫీజు వివరాలు ఓసి అభ్యర్థులకు  ఒక వెయ్యి, బీసీ అభ్యర్థులకు 5వేలు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 2500 రూపాయలు చెల్లించాలని తెలిపారు. లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని కోరారు. అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ని సద్వినియోగపరుచుకోవాలని అట్టి ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9704443476, 9398987337 నంబర్లకు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ధైత అమ్మవారికి తిరుమంజనం

- ఘనంగా గరుడ పఠలేఖనం.. గరుడాధీవాసం



**మంగపేట మే09(జనంసాక్షి):** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం మల్లూరు క్షేత్రంపై కొలువుతీరిన ధైత అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేక కార్యక్రమాన్ని భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి అర్చకులు అమరవాది మురళీ కృష్ణమాచార్యుల బృందం యాజ్ఞకులు అమరవాది రామనరసింహాచార్యులు, శ్రీపెరంబుదూరు  మదనమోహనాచార్యులు, మణిదీపాచార్యులు, శ్రీమాన్ రామ చంద్రాచార్యులు, అభిరామాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల సమయంలో ధైత అమ్మవారికి తిరుమంజనం కార్యక్రమంలో భాగంగా కుంకుమ, చందనం, జలాభిషేకాలతో అభిషేకాన్ని నిర్వహించి అనంతరం ధైత అమ్మవారికి పట్టు వస్త్రాలను అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ, ఎస్సై టీవిఆర్ సూరి ఆలయ బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ సభ్యులు యరంగారి సురేష్ లు అమ్మవారికి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, ఏడునూతల ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, రాజీవ్ శర్మ, ఆలయ సిబ్బంది లక్ష్మీనారాయణ, శేషు, అజయ్, గణేష్, నాగార్జున్ మహేష్, పుల్లయ్యలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం
- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్



**చెన్నారావుపేట, మే 9(జనంసాక్షి):** అర్హులైన  ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తామని మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ అన్నారు. చెన్నారావుపేటలోని ఈర్య తండాకి చెందిన గుగులోత్ రమాదేవిరాజ్కోటికి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇంటికి శుక్రవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతీపేదవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు గుగులోత్ నాని, చెవ్వ వెంకటేశ్వర్లు, మెంతుల రమేష్, కంది నారాయణ రెడ్డి, మారెల్లి కుమారస్వామి, గుగులోత్ రాంధన్, రాజు, కిషన్, గణేష్, నరేష్, రాజు, మమత, యాకమ్మ, సలేంద్రచారి, పైడిరాజు, వజ్జంతిరమేష్, స్వామి, పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



**పాలకుర్తి, మే 09 (జనంసాక్షి):** పాలకుర్తి మండల కేంద్రంలోని పాటిమీది హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా హనుమాన్ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక గుడివాడ చౌరస్తాలో ఉన్న పంచగుళ్ళ నుంచి రాజీవ్ చౌరస్తా మీదుగా పాటి మీది ఆంజనేయ స్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభాయాత్ర అశేషంగా పాల్గొన్న హనుమాన్ భక్తుల భజనలతో నృత్యాలతో పాటు మీది ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగింది. అనంతరం పంచామృతాభిషేకము, సింధూర లేపనంతో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అర్చకుడు గంగు రఘు శర్మ, హనుమాన్ స్వాములు సంగ కృష్ణమూర్తి, ఆకుల నాగరాజు, కోల నారాయణ, దాసరి మధు, చిలువేరు మల్లయ్య, లాకావత్ నరహరి, వీరమ నేని వెంకటేశ్వర్ రావు, మాదంశెట్టి భాస్కర్, పబ్బ సంతోష్, వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేసి బాలల హక్కులు కాపాడాలి



**వరంగల్ ఎంజీఎం, మే 9(జనంసాక్షి):** బాలరక్షా భవన్‌లోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలనీ జువేనైల్ బోర్డు న్యాయమూర్తి యం.డి ఫరీహ అహ్మద్ అన్నారు. అద్దె భవనంలో కొనసాగుతున్న హనుమకొండ జిల్లా బాలరక్షా భవన్‌లోని జువేనైల్ బోర్డు వడ్డేపల్లి యం.పి.పి.ఓ భవన్‌లోకీ మార్చడంతో శుక్రవారం న్యాయమూర్తి హాజ రై జువేనైల్ జస్టిస్ బోర్డు ను ప్రారంభించారు. అక్కడి బాలల కోసం పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులతో కలిసి మాట్లాడుతూ జెజె యాక్ట్ ప్రకారం బాలరక్షా భవన్‌లోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి బాలల హక్కులను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు డా.కే.గోపిక రాణి, మేరుగు సుభాష్, జిల్లా ప్రొ బేషన్ అధికారులు ఏ.రమణ మూర్తి, రాధా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులను సద్వినియోగించుకోవాలి : ఎంఈఓ

- ఈనెల 09 నుండి మే23 తేదీ వరకు




**మంగపేట మే09 (జనంసాక్షి):** వేసవికాలంలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర విద్యాశాఖ విద్యార్థిని విద్యార్థుల కొరకు సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులను మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ మంగపేట, కమలాపురం, రాజుపేట జడ్పీ హైస్కూల్ లలో ఈ నెల 9 నుండి మే 23 తారీకు వరకు అనగా 15 రోజులపాటు విద్యార్థినీ విద్యార్థులకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల సమయం వరకు విద్యార్థులకు డాన్స్‌ప్రాక్టీస్, ఈజీమాథ్స్, సైన్స్‌పై ప్రయోగాలు, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలపై ఉచితంగా అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంపులను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక కోరారు.

## సింధూరు విజయవంతం కావాలని పూజలు

**పాలకుర్తి, మే 09(జనంసాక్షి):** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో సీఐ మహేందర్రెడ్డి, ఆలయ ఈవో మోహన్ బాబు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం, పాకిస్తాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో విజయం మనదే కావాలని, భారత సైనికులు సురక్షితంగా, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని పూజలు చేసినట్లు తెలిపారు. ఈ యుద్ధానికి యావత్ భారత ప్రజలు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కొత్తపెల్లి వెంకటయ్య, రాములు, నవీన్, పూజారులు డీ.వీ.ఆర్ శర్మ. దేవగిరి అనిల్. లక్ష్మన్న, మత్తగజం నాగరాజు, అశోక్, ఉన్నారు.



# ఇందిరమ్మ లబ్ధిదారులను వార్డు సభల ద్వారా ఎంపిక చేయాలి



**బెల్లంపల్లి, మే 7, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులలో అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, వార్డు సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా సిపిఐ పట్టణ సమితి కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సీనియర్ నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నర్సయ్య మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా కొందరు నాయకులు తమ ఇష్టారాజ్యంగా తమ అనుచరులకు, అర్హత లేని వారికి, పక్కా ఇండ్లు ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులలో వార్డు సభలు నిర్వహించి అర్హులను గుర్తించి, అర్హుల జాబితాను మున్సిపల్ కార్యాలయ నోటీసు బోర్డులో అంటించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ బెల్లంపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూర్ రాంచందర్, కుందేళ్ల శంకర్, శనిగారపు రాజేందర్, నాయకులు, కలువల రాయమల్లు, పోతారం లింగయ్య, అంబాలా మత్తయ్య పాల్గొన్నారు.

## బూర్గు రవిగౌడ్‌కు భారత రాజ్యాంగ ఆవశ్యకత అవార్డు

- ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**స్టేషన్ ఘన్పూర్, మే 09 (జనంసాక్షి):** మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన ప్రముఖ ధూమ్ దాం కళాకారుడు, కవి, గాయకుడు బూర్గు రవిగౌడ్‌కు శుక్రవారంనాడు హైదరాబాద్ కూకట్పల్లి చిత్తా రమ్మ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం తెలంగాణ కలాల గలాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవశ్యకత అవార్డు అందజేసి మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బూర్గు రవిగౌడ్ మాట్లాడుతూ దళిత బహుజనుల కొరకు కాలుకు గజ్జకట్టి గోసిగొంగడేసి గల మెత్తి గర్జించి ఊరుఊరులో కార్యక్రమాలు నిర్వహించి, మహనీయుల జయంతి ఉత్సవాలలో పల్లె నుండి ఢిల్లీ దాకా ఎన్నో పాటలు పాడిన నన్ను గుర్తించి భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నాకు ఈ అవార్డును ప్రముఖ ఉద్యమ గాయకుడు దరువు అంజన్న, డాక్టర్ మాచర్ల బిక్షపతి, గట్ట గళ్ళ సంజీవ, గజవెల్లి ప్రతాప్,డప్పు రామస్వామి చేతుల మీదుగా ఇవ్వడం జరిగిందన్నారు. నన్ను అభినందించిన ఉద్యమ కళాకారులు గట్టగళ్ళ సంజీవ, గజవెల్లి ప్రతాప్, ప్పిన్నింటి రత్నం, పన్నీరు శ్రీనివాస్, గజ్వేల్లి ప్రతాప్, వీరందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- బాధిత కుటుంబాలకు రూ.1 లక్ష 7 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చెన్నారావుపేట, మే 9(జనంసాక్షి):** బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 1లక్ష 7వేల రూపాయల చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో మంజూరైన 1లక్ష 7వేల రూపాయాల విలువ చేసే 3 చెక్కులను బాధిత కుటుంబాలకు చెన్నారావుపేట కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్ పంపిణీ చేశారు. పెండ్లి దేవేంద్రకు రూ.38 వేలు, అమడగాని కుమారస్వామికి రూ. 25 వేలు, శీలం శంకర్ కు రూ. 44 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, ఉప సర్పంచ్ ఊరుగొండ లింగస్వామి, అమీనాబాద్ తండా గ్రామ అధ్యక్షులు బానోతు రవి, బాపూజీ పురుషుల సంఘం అధ్యక్షులు మురహరి రవి, దామోదర్ రెడ్డి, చిరంజీవి, రాములు, కుమారస్వామి, అనిల్, ప్రసాద్, పాల్గొన్నారు.



# ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్‌కు గుణపాఠం

- మహబూబాబాద్ శాసన సభ్యులు డా. మురళీ నాయక్



**మహబూబాబాద్ బ్యూరో, మే 09(జనంసాక్షి):** ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్‌కు గుణపాఠం కావాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ అన్నాడు. శుక్రవారంనాడు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్-143 ఆధ్వర్యంలో జరిగిన ఆపరేషన్ సిందూర్ సంగీభావ ర్యాలీలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే మురళీ నాయక్ పాల్గొన్నారు. మహబూబాబాద్ పట్టణాధ్యక్షులు హనుమాండ్ల రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి చేసిన పాకిస్థాన్ కు తగిన శాస్తి జరిగిందన్నాడు. రాతియుగపు క్రూరమైన మానసిక స్థితిలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిపట్ల విచారం వ్యక్తంచేశారు. అనంతరం భారతప్రభుత్వం తీసుకున్న సైనికచర్యతో పాకిస్థాన్ కు బుద్ధి రావాలన్నారు. భారత త్రివిధ దళాలు పాకిస్థాన్‌లో బాంబుల మోత మోగిస్తున్నాయన్నారు. ఈ యుద్ధ సమయంలో భారతీయులంతా సైనికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిక్షం, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, అమ్మటి వెంకన్న, కిరణ్, గంధసిరి వెంకన్న, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రాజు, సహాయ కార్యదర్శి బండ రాజ్‌కుమార్, కమిటీ సభ్యులు శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు కట్ల రాజు, శ్రీనివాస్, రాధాకృష్ణ, దేవేంద్ర చారి, సత్యం, గౌస్, నరసింహారావు, ఇండ్ల మహేష్, పంబాల శివ, కట్కూరి ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభ వెంకటేశ్వర్లు, చీకటి మహేష్ గౌడ్, సింగారపు సతీష్, దారా ఇందు భారతి, సందీప్, సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ ధరావత్ వెంకన్న నాయక్, జిల్లా అధ్యక్షులు నందులాల్, బాదావత్ రాంబాబు, సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గూగుల్ కిషన్ నాయక్, సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్, మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డుపెల్లి ఉపేందర్, సిపిఐ ఎంఎల్ నాయకులు సామ పాపయ్య పాల్గొన్నారు.

# నాలాల పూడికతీత వేగవంతంగా పూర్తి చేయండి

- బొందివాగు, భద్రకాళి నాలాల్లో డీ-సిల్టింగ్ ప్రక్రియ క్షేత్రస్థాయిలో మేయర్ పరిశీలన



**వరంగల్ ఎంజీఎం, మే 9(జనంసాక్షి):** నాలాల పూడికతీతలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా పరిధిలోని బొందివాగు, మ్యూజికల్ గార్డెన్స్ వద్ద భద్రకాళి నాలాలో కొనసాగుతున్న పూడికతీత ప్రక్రియను మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ గ్రేటర్ వరంగల్ నగరం ముంపు నివారణలో భాగంగా నగరంలోని భద్రకాళి, బొందివాగు, నయింనగర్, దర్గా కాజిపేట, శాకరాశికుంట, చిన్న వడ్డేపల్లి, శివనగర్, వరంగల్ 12 మోరీల నుండి అలంకార్ బ్రిడ్జి వరకు నాలల పూడికతీత, నందిహిల్స్ నుండి జూపార్క్ వరకు గల నాల, తిరుమల జంక్షన్ నుండి ప్రెసిడెంట్ స్కూల్ వరకు, అమరావతి బ్రిడ్జి నుండి ప్రెసిడెంట్ స్కూల్ వరకు కచ్చనాల పూడికతీత, ప్రెసిడెంట్ స్కూల్ నుండి నయీమ్‌నగర్ బ్రిడ్జి వరకు, ఎస్టీ హాస్టల్ నుండి పోస్టల్ కాలనీ మస్జిద్ వరకు, వడ్డేపల్లి ప్రశాంత్ నగర్ నుండి చైతన్యపురి ప్రధాన రోడ్డు వరకు, దర్గా రైల్వే గేట్ నుండి సేంట్ గ్యాబ్రియల్ స్కూల్ వరకు గల నాలాలు, కచ్చనాల బాక్స్ డ్రెయిన్స్, నాలలతో పాటు అంతర్గత నాలల పూడికతీత సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న దృష్ట్యా వర్షాకాలం ప్రారంభానికి ముందే ఆయా పనులు పూర్తిస్థాయిలో జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్, ఏఈలు ముజమ్మిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులు తప్పని సరిగా సభ్యత్వ గుర్తింపు కార్డులు కలిగి ఉండాలి

- కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వృత్తి చేస్తున్న గీత కార్మికులకు తాడి టాపింగ్ టెస్ట్
- ఏటూరునాగారం ఎక్సైజ్ సిఐ సిహెచ్ కిషోర్



**ఏటూరునాగారం, మే 09(జనంసాక్షి):** మండలంలోని రొయ్యూరు గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని షాపెల్లి తాటి వనంలో గుర్తింపు కార్డుల కోసం తాటి చెట్లు ఎక్కే పక్రియను ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గీత కార్మికులకు టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ కిషోర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ, కల్లు గీత వృత్తి చాలా ప్రమాదకరమని అన్నారు. చెట్లు ఎక్కే గీత కార్మికులకు తప్పనిసరిగా గుర్తుంపు కార్డులు కలిగి ఉండాలని అన్నారు. గుర్తింపు కార్డులు ఉంటేనే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలైన యాభై సంవత్సరాలు నిండిన కల్లు గీత కార్మికులకు వృత్తి పింఛన్, సేఫ్టి మొకులు. ఎక్స్ గ్రేషియాలు అందుతాయని అన్నారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడాలేకుండా కల్లుగీత వృత్తిచేస్తున్న గీత కార్మికులకు అందరికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిక్క అశోక్ గౌడ్, చిక్క కృష్ణ గౌడ్, మద్దెల యాకన్న గౌడ్, తాటి నవీన్ గౌడ్, పాలకుర్తి దేవేందర్ గౌడ్, అరెల్లి వెంకన్న గౌడ్, మేరుగు సామ్రాజ్యం గౌడ్, బొల్లికొండ నారాయణ గౌడ్, మారగోని రమేష్ గౌడ్ తో పాటు 45 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- బడిబాటను ప్రారంభించిన ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ఉపాధ్యాయ బృందం



**మహబూబాబాద్ బ్యూరో, మే 09 (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాటలో కార్యక్రమంగా కంబాలపల్లి లో ఉన్న ఐకెపి సెంటర్ వడ్లకొనుగోలు కేంద్రంలో ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం బడిబాటను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతున్నది, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు సంపూర్ణమైన అభివృద్ధిని సాధిస్తూ ఉన్నతమైన మార్కులతో మనముందు ఉంటున్నారనీ అన్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ బడులను సంరక్షించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య, జి లక్ష్మి, ఉపాధ్యాయులు రామసాయం శ్రీధర్ మరియు ఆవునూరి రవి, సువర్ణ, శ్రీజ కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి రైతులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి మద్దతుగా
# ఎల్లారెడ్డిపల్లిలో ప్రత్యేక పూజలు

• ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని వేడుకున్నారు



**ములుగు/వెంకటాపూర్,మే9 (జనంసాక్షి):** దేవాదాయ శాఖ పిలుపుమేరకు శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు కొలనుపాక సదాశివుడు ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ భక్తులకు, గ్రామస్తులకు మనోధైర్యాన్ని ప్రసాదించారు. ఆపరేషన్ సింధూర్లో పోరాడుతున్న భారత్ సైన్యానికి ఎలాంటి హాని జరగకుండా చూడటంతో పాటు శత్రు సైన్యం నశించే విదంగా చూడాలని ఆంజనేయస్వామిని వేడుకున్నారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం విజయవంతం కావాలని ఆలయంలో స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు బేతి సతీష్ యాదవ్, బైకని కుమార్, బేతి సదానందం, బొల్లవేన నరేష్, గంధ్రకోట రమేష్, బోయిని నరేందర్, కొలనుపాక సంపత్, కొలనుపాక శివుడుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చదివించండి



మండల విద్యాధికారి గంగాధర్

**దస్తురాబాద్ మే 09 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే విద్యార్థులను చదివించండి అని మండల విద్యాధికారి గంగాధర్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం గ్రామస్టులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఉన్నతమైన విద్యను బోదించేందుకు ఉపాధ్యాయులు ఎల్లపుడు అందుబాటులో ఉన్నారని అన్నారు. ప్రతి తల్లితంద్రులు తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రైవేట్కి దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్ని సదుపాయాలతో అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విదంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట వేణు, రవీందర్ జొన్నల, సీఆర్పీ తిరుపతి, ఐఆర్పీ జగన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి మద్దతుగా నల్లగుంట రామాలయం, కృష్ణాలయములో ప్రత్యేక పూజలు

• ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై ప్రత్యేక పూజలు



**ములుగు/వెంకటాపూర్, మే9(జనంసాక్షి):** తెలంగాణ దేవాదాయ శాఖ పిలుపుమేరకు శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు గ్రామంలోని రామాలయం, కృష్ణాలయంలో భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముడుంబై వంశీ కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ భక్తులకు, గ్రామస్తులకు మనోధైర్యాన్ని ప్రసాదించారు. ఆపరేషన్ సింధూర్లో పోరాడుతున్న భారత్ సైన్యానికి ఎలాంటి హాని జరగకుండా చూడటంతో పాటు శత్రుసైన్యం నశించే విధంగా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు. అవసరమైతే దేశం కోసం ప్రతిఒక్కరు సైనికులుగా మారాలని గురుస్వామి పిలుపునిచ్చారు. అదే విధంగా ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం విజయవంతం కావాలని, దేశ సైనికులకు భగవంతుని కృప కటాక్షాలు ఉండాలని ఆలయంలో స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నాగులు రవి,రామగిరి శ్రీనివాస్, బోజ్జం సత్యపాల్ రెడ్డి, పిన్ రెడ్డి సంజీవ రెడ్డి, బండి నరసయ్య, శానము రఘు,బండి శ్రావణ్, పర్ష సురేష్, చిమ్మనపల్లి రమేష్, ఐకాన్ యూత్ సభ్యులు కామ రాహుల్, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

## ఇండో-పాక్ ఉద్రిక్తతల మధ్య నర్సింహులపేటలో భద్రతా చర్యలు కట్టుదిట్టం



**నర్సింహులపేట, మే 9(జనంసాక్షి):** ఇండో-పాకిస్తాన్ యుద్ధం కొనసాగుతున్నందున, నర్సింహులపేట మండలం అంతటా భద్రతా చర్యలు అమలు చేయబడుతున్నాయి. మహబూబాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఆదేశాల మేరకు, ప్రజా భద్రతను కాపాడటానికి ఏవైనా అవాంఛనీయ సంఘటనలను నివారించడానికి పోలీసు అధికారులు ఈ ప్రాంతంలో వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా స్ఐ సురేష్ మాట్లాడుతూ, నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలను వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. "ఈ అనిశ్చిత సమయాల్లో ప్రజా సహకారం చాలా ముఖ్యం. ఎవరైనా ఏదైనా అసాధారణతను గమనించినట్లయితే, వారు పోలీసులకు తెలియజేయడానికి వెనుకాడకూడదు" అని ఆయన అన్నారు. ఉద్రిక్త వాతావరణం దృష్ట్యా, తనిఖీల సమయంలో అసౌకర్యాన్ని నివారించడానికి అన్ని వాహన యజమానులు అవసరమైన పత్రాలను తీసుకెళ్లాలని పోలీసులు సూచించారు. భద్రతా దళాలు శాంతిభద్రతలను కాపాడటానికి శ్రద్ధగా పనిచేస్తున్నందున పౌరులు అప్రమత్తంగా ఉండాలని, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రోత్సహించారు. అధికారులు ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడటానికి త్వరిత చర్య తీసుకునేలా పరిణామాలను నిశితంగాపర్యవేక్షిస్తూనే ఉన్నారు.



## మీడియా పై కక్ష సాధింపు చర్యలు
# మానుకోవాలి : నిర్మల్ పాత్రికేయులు



**నిర్మల్బ్యూరో,మే09,(జనంసాక్షి):** నిజాలు నిర్భయంగా వ్రాస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్న మీడియా సంస్థలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని శుక్రవారం నిర్మల్ పాత్రికేయ బృందం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్కు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ విజయవాడలో సాక్షిపత్రిక ప్రతినిధిపై పోలీసులు ఎలాంటి ముందస్తు సర్చ్ వారెంట్ లేకుండా అయన ఇంటిపై సోదాలు నిర్వహించి, దాడులకు పాలుపడడం షోచనీయమని అన్నారు. ఈదాడిని నిర్మల్ ఎలాక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయులు ముక్తకాంట ఎంతో ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీయుడబ్ల్యూజె ఐజేయు, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరమ్, ప్రెస్క్లబ్, తదితర యూనియన్ నాయకులు వెంకగారి భూమయ్య, గుమ్ముల అశోక్, పూసల పోశెట్టి, రాసం శ్రీధర్, రామ్ మహేష్, అల్లం అశోక్, మహేష్ రావ్, రాజేశ్వర్, వేణు, మధు, రాజు, కైలాష్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల దాడిని ఖండించిన జర్నలిస్టులు

• భూపాలపల్లిలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో జర్నలిస్టులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు. ఏపీలోని విజయవాడలో 'సాక్షి' ఎడిటర్ ధనుంజయరెడ్డి నివాసంలో పోలీసులు సోదాలు చేసి భయభ్రాంతులకు గురిచేయడాన్ని స్థానిక జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లేకార్డులు చేబూని జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఏపీ ప్రభుత్వం, పోలీసుల వ్యతిరేక నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్డెన్ సెర్చ్ పేరుతో సాక్షి ఎడిటర్ ఇంట్లో సోదాలు నిర్వహించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా కక్షపూరితంగానే ఎడిటర్ ఇంటికి వెళ్లి పోలీసులచే ఏపీ ప్రభుత్వం డ్రామా ప్లే చేయించిందని మండి పడ్డారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ఎడిటర్లు, జర్నలిస్టులను నియంత్రించాలనుకోవడం అవివేకమన్నారు. పత్రిక స్వేచ్ఛను అడ్డుకున్న ప్రతీ రాజకీయ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు సామంతుల శ్యామ్, తడుక సుధాకర్ గౌడ్, ఎడ్ల సంతోష్, దొమ్మటి రవీందర్, తిక్క ప్రవీణ్, సారేశ్వర్ రావు, కడపాక రవి, దేవేందర్, విద్యార్థి సంఘం నాయకులు జోసెఫ్ పాల్గొన్నారు.

## పోలీసుల విస్తృత తనిఖీలు



**కాళేశ్వరం, మే09,(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజ్ వద్ద మహాదేవపూర్ సివిల్ పోలీసులు మరియు టిజిఎస్పి సిబ్బంది సరస్వతి పుష్కరాలలో భాగంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా వివిద రకాల వాహనాల పత్రాలను వాహనానికి సంబందించిన డ్రైవరు పత్రాలను తనిఖీ చేయడం జరిగినదని మహాదేవపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శాయి శశాంక్ తెలిపారు.

## శాంతిఖని గనిని సందర్శించిన జీఎం



**బెల్లంపల్లి, మే 9, (జనంసాక్షి):** బెల్లంపల్లి శాంతిఖని గనిని శుక్రవారం మందమర్రి జీఎం దేవేందర్ సందర్శించారు. ఉదయం షిఫ్టులో శాంతిఖనికి వచ్చిన ఆయన అధికారులతో మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి, గని పరిస్థితిని కార్మికుల పనితీరును తెలుసుకున్నారు. అనంతరం గనిలోకి దిగారు. భూగర్భలో ఉత్పత్తి ప్రక్రియ పనితీరును పరిశీలించేందుకు ఆయన గనిని సందర్శించారు. ఆయన వెంట ఏజెంట్ అబ్దుల్ ఖదీర్, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, గని రక్షణ అధికారి పి రాజు, గని సంక్షేమ అధికారి ఇ రవి కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

## తెలంగాణ కాస్ట్రో బీఎన్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు



**బెల్లంపల్లి, మే 9, (జనంసాక్షి):** తెలంగాణ కాస్ట్రోగా పేరుగాంచిన భీంరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి వేడుకలు శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలో ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆపార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బియన్ రెడ్డి విద్యార్థి దశలో తన 14వ ఏట తన గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నాటి దొరల ఆగడాలను, నైజాం రజాకార్ల దౌర్జన్యాలు చూసి సహించలేక నాటి ఆంధ్రమహాసభ కార్యక్రమాలకు ఆకర్షితులై క్రమక్రమంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నేతృత్వం వహించిన ఆరుగురు అగ్రగణ్యుల ఒకరని అన్నారు. తెలంగాణ సమాజానికి క్యూబా క్యాస్ట్రోగా మారారని వివరించారు. నాటి నైజాం, గ్రామాల్లో దొరలు, భూస్వాములు సాగిస్తున్న వెట్టిచాకిరికి, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలందరినీ చైతన్యం చేసి సాయుధులుగా మలచడంలో, తుపాకీ కాల్చడంలో, దొరలను గడగడలాడించి, ఊదర బాంబుల ద్వారా దొర పీచాలను అణిచి వేసి, ఎక్కడ అరాచకం ఉంటే అక్కడ ప్రత్యక్షమై వెట్టి మనుషులు, మట్టి మనుషులను పోరాట యోధులుగా తీర్చిదిద్దిన అగ్రశ్రేణి నేత బీఎన్ రెడ్డి అన్నారు. పది లక్షల ఎకరాల భూ పంపిణీలో, మూడు వేల గ్రామ రాజ్యాల నిర్మాణంలో ఆయన పాత్ర మరువలేనిది అన్నారు. బియన్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు యంపిగా గెలుపొందిన తీరు, చట్ట సభల్లో పీడిత ప్రజా పక్షాన జరిపిన పోరాటం పార్లమెంటు వెలుపల నిర్మించిన అనేక ప్రజా ఉద్యమాలకు బియన్ రెడ్డి నేతృత్వం వహించిన తీరు నేటి తరానికి ఆదర్శంమని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎంసీపీఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, అఖిలభారత మహిళా సమాఖ్య కార్యదర్శి కాంపల్లి రాధా తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులతో టెలికాన్ఫరెన్స్.. సమీక్ష

● జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు

**ములుగు (ప్రతినిధి, మే 09(జనంసాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు నూతనంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వైద్య అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈహెచ్ఎంఐఎస్ ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం అనే కొత్త పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు వచ్చే వ్యాధిగ్రస్తులు, తమ వెంట ఆధార్ కార్డుతో రావాలని, వారి వివరాలను మొదలు రిజిస్ట్రేషన్ యందు నమోదు చేసుకున్న తర్వాత వైద్యాధికారి వద్దకు పోవాలని, అచట రోగి



లక్షణాలను అడిగి తెలుసుకుని, అట్టి వివరాలను వైద్యాధికారి ఈ పోర్టల్ లో నమోదు చేసి, ఏదేని పరీక్షలు అవసరమైనచో ల్యాబ్ టెక్నీషియన్ వద్దకు పంపించాలని, ల్యాబ్ టెక్నీషియన్ రోగి పరీక్షల వివరాలను పోర్టల్ లో నమోదు చేసుకొని, వైద్యాధికారి వద్దకు పంపించాలని అటు తరువాత వైద్యాధికారి రోగి లక్షణాలను బట్టి రాసిన మందుల కొరకు ఫార్మసీ ఆఫీసర్ వద్దకు పంపించాలని, అక్కడ కూడా రోగి తీసుకున్న మందుల వివరాలను పోర్టల్ యందు నమోదు చేసి మందులతో వ్యాధిగ్రస్తులకు చికిత్సను అందించాలని వైద్యాధికారులకు డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు వివరించారు. ఈ ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా రోగి వివరాలు, రోగి వ్యాధి, చికిత్స వివరాలు ఈ పోర్టల్ లో సంక్షిప్తమై ఉంటాయని దీని ద్వారా మళ్లీ ఏదేని అవస్థతో గాని, వ్యాధితో గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినప్పుడు ఈ పోర్టల్ లో నిక్షిప్తమైన వివరాలు రోగికి ఉపయోగపడతాయని తెలిపారు. కావున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వ్యాధిగ్రస్తులకు ఆధార్ కార్డుతో రావాలని, వారికి అవగాహన కల్పించాలని టెలికాన్ఫరెన్స్ ద్వారా వైద్యాధికారులకు డిఎం అండ్ హెచ్ఓ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్స్ డాటా ఎంట్రీ ఆపరేటర్స్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

● ఎంఈ వో జి. వి. వి సత్యనారాయణ

**నూగూర్ వెంకటాపురం మే 9(జనం సాక్షి):** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలమేరకు జిల్లా విద్యా శాఖ ఆదేశాల మేరకు వెంకటాపురం మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారి జి.వి. వి సత్యనారాయణ సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించడం జరిగింది. ఈ క్యాంప్ నేటి నుండి ది 26.05.2025(15 రోజులు) ఉదయం 9.00 నుండి 11.00 గంటల వరకు(రెండు గంటలు) నిర్వహించ బడుతుందని మండల విద్యా శాఖ అధికారి జి. వి. వి సత్యనారాయణ తెలిపారు. 6 తరగతి నుండి 9 వ తరగతి వరకు చదివే విద్యార్థులుఅందరు వినియోగించుకోవచ్చునని అన్నారు. ఈ క్యాంప్ లో ఆటలు,పాటలు,డ్రాయింగ్, యోగా,కరాటే, డాన్స్, కంప్యూటర్,స్పోకెన్ ఇంగ్లీషు మొదలైన అంశాలు నేర్పించబడుతాయని ఆయన అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఉపయోగించుకోగలరని మండల విద్యా శాఖ అధికారి తెలియజేశారు. ఈ క్యాంప్ ఇంచార్జీ గా ఉపాధ్యాయులు చింత శేష నరసింహారావు, పి సూర్య నారాయణ,బి శ్రీనివాస్ వ్యవహరిస్తారు.

## బైక్ ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి

**మంగపేట మే09 (జనంసాక్షి) :** భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధానికి మన భారతదేశ సైన్యానికి (త్రివిధ దళాలు) భరోసా ఇచ్చేందుకు మే 11 ఆదివారం ఉదయం 8 గంటలకు అకినేపల్లి మల్లారం నుండి కమలాపురం అంబేద్కర్ సెంటర్ వరకు జాతీయ జెండాలతో భారీ బైకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ ర్యాలీలో వివిధ ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బైకు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ప్రజా సంఘ నాయకులు కోరారు.

## లైసెన్స్ సర్వేయర్ల ఎంపికకు నోటిఫికేషన్

**ములుగు (ప్రతినిధి, మే 09(జనంసాక్షి) :** దిగువ తెలిపిన అర్హతలు గల అభ్యర్థులు మీ సేవా కేంద్రాల ద్వారా తేది 05 మే 25నుండి 17 మే 25 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చును అని తెలియజేసినారు. ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) %-% కనీసం 60% మార్కులతో ఐటిఐ డ్రాఫ్ట్మెన్ (సివిల్) డిప్లొమా (సివిల్) బి టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో 50 పని దినాలు శిక్షణ ఇవ్వబడుతుంది అని తెలియజేశారు. మరియు శిక్షణ రుసుము ఓసి అభ్యర్థులు రూ 10,000, బిసి అభ్యర్థులు రూ 5,000, ఎస్సి/ఎస్టీ అభ్యర్థులు రూ 2,500 చెల్లించవలసి ఉంటుంది అని తెలియజేసినారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే మరియు భూ రికార్డుల కార్యాలయము ములుగు 9440954673, 9493316892 నంబర్ లను సంప్రదించ వచ్చునని జిల్లా కలెక్టర్ ములుగు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**భీమదేవరపల్లి, మే 09(జనం సాక్షి) :** పాకిస్తాన్‌పై జరుగుతున్న యుద్ధంలో భారత సైనికులు విజయం సాధించాలనే అభిలాషతో శుక్రవారం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో అర్చకుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు, సిబ్బంది సమాహారంగా పూజలు నిర్వహించారు. 'భారతమాత కి జై' నినాదాలతో సంఘీభావం ప్రకటించారు.

# బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి

● ప్రధానోపాధ్యాయులు హల్య నాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి, మే 9 (జనం సాక్షి) :** బడి ఈడు పిల్లలను గాంధీ పురంలోని ప్రాథమిక పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ఎంపీపీఎస్ గాంధీపురం పాఠశాలలో చేర్పించలని గాంధీ పురంలోని వాడ విధిలలో తిరుగుతూ ఉపాధ్యాయులు కరపత్రాలతో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గుగులోత్ హల్య నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజనం ఉచిత పుస్తకాలు ఉచిత దుస్తులు ఇస్తూ వారానికి మూడు రోజులు కోడిగుడ్లను రాగి జావాను అందిస్తుందని అన్నారు విద్యార్థులకు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండే విధంగా అన్ని రకాల ఆటలను ఆడిస్తూనే వారు ఉన్నత స్థితికి వెళ్లే విధంగా కృషి చేస్తామన్నారు కావున సౌకర్యాలను కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించి మన ఊరి లోని ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు మన ఊరులోని పాఠశాలలో




ఉన్నత చదువులు చదివిన ఎంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని వారి మేధస్సును ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి రవికుమార్ ఏ వెంకటేశ్వర్లు జి భవాని వి నవత అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ సునీత అంగన్వాడి టీచర్లు నజీమా స్వప్న ఎస్ జి హెచ్ సభ్యులు మల్లికాంబ ఫర్జానా విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఆర్ఓ వాటర్ ప్లాంట్ మంజూరు పట్ల హర్షం

● ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్

**మల్హర్, మే 09(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లాలోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 లోని మైనింగ్ ప్రభావిత నిర్వాసిత గ్రామమైన మల్హర్రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లో జెన్కో సియస్ఆర్ నిధులతో ఆర్ఓ వాటర్ ప్లాంట్, బస్ స్టాండ్ కావాలని కాపురం - తాడిచెర్ల భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో 2023 మార్చి లో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు విన్నవించగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో ప్రజలకు శుద్ధ త్రాగునీరు అందించేందుకు జిల్లా కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ సంక్షన్ ఇచ్చినట్లు భూ నిర్వాసితులు కమిటీ అధ్యక్షులు భూపాలపల్లి ఎస్సీ సెల్ జిల్లా



అధ్యక్షులు దండు రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిచెర్ల గ్రామానికి ఆర్ఓ వాటర్ ప్లాంట్ మంజూరు ఇప్పించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు తాడిచెర్ల ప్రజల పక్షాన దండు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# పుట్ట మధు హయాంలోనే మండల అభివృద్ధి

● మాజీ సర్పంచ్ విజయ నాగేశ్వరరావు

**మల్హర్, మే 09(జనంసాక్షి):** మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధుకర్ హయాంలోనే మల్హర్రావు మండలంలో అభివృద్ధి జరిగిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,పెద్దతూండ్ల మాజీ సర్పంచ్ ఇనగంటి విజయ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దతూండ్ల లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎమ్మెల్యే గా ఉన్న ఐదేళ్ల హయాంలో చేసిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. మా నాయకుడు పుట్ట మధు మారుమూల గ్రామాల్లో రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో తాడిచెర్ల నుంచి కిషన్రావుపెల్లి అటవీ మార్గం ద్వారా రహదారి నిర్మాణం కోసం ఖమ్మంపల్లి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి కిషన్రావుపెల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టిన పనులు కాంగ్రెస్ నాయకులకు కనపడకపోవడం కల్లుండి చూడలేని చందంగా ఉందని విమర్శించారు. దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రాష్ట్ర మంత్రిగా ఉండి ధరణి వల్లే ఫారెస్టు అనుమతులు రావడం ఆలస్యం అవుతుందని కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే కిషన్రావుపెల్లి అటవీ మార్గంలో



రహదారి నిర్మాణం పూర్తి చేసేందుకు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గాదం సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కుల లక్ష్మయ్య,జాగరి హరీష్ బండారి సమ్మయ్య, తోట బాపు, బండారి శ్రీనివాస్, సంపత్, రాజు, రఘువరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో బడిబాట



**మరిపెడ మే 9 (జనంసాక్షి) :** మరిపెడ మండల కేంద్రంలో మరిపెడ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పరిచి బడిబాట కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. గౌరవ స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ గారి ఆదేశానుసారం ఈ విద్యా సంవత్సరంలో గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థినీ విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయుటకు గాను ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ విధంగా మే నెలలో ప్రతి శుక్రవారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని మరియు బడిబాట కార్యక్రమం కూడా కొనసాగుతుందని, జూన్ 6 నుండి ప్రతిరోజు బడిబాట కార్యక్రమం ఉంటుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడమే బడిబాట ప్రధాన ఉద్దేశం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దనా చారి, సురేష్, రాజకుమారి, తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.